# సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

- నియోజకవర్గాన్ని రూ.2,500కోట్లతో అభివృద్ధి చేశాం
- మ్యానిఫెస్టోలోని హామీలన్నీ అమలు చేస్తం
- ప్రజలు మరోసారి బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలి
- వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి
- నామినేషన్ దాఖలు చేసిన రమేశ్

వర్ధన్నపేట, నవంబర్ 9: తొమ్మిదిన్నర ఏండ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన ప్రజా సంక్షేమ పథకాలే భారీ విజయాన్ని అందిస్తాయని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి అరూరి రమేశ్ అన్నారు. నియోజకవర్గ కేంద్రంలోని రిటర్నింగ్ కార్యాలయంలో గురువారం నామినేషన్ పత్రాలను దాఖలు చేసిన అనంతరం ఆయన మీడియా పాయింట్‌లో మాట్లాడారు. ఉద్యమ నేత, సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంతోపాటు ప్రజల సంక్షేమానికి ఎంతో శ్రమించారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రెండు దఫాలుగా చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామ పంచాయతీగా ఉన్న వర్ధన్నపేటను మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేసి రూ.160కోట్లతో అభివృద్ధి చేసినట్లు చెప్పారు. వర్ధన్నపేటకు 100 పడకల ఆస్పత్రి మంజూరు చేయించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో రూ.2,500కోట్లతో అభివృద్ధి పనులు చేసినట్లు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన పేదలందకీ అందించినట్లు చెప్పారు. రైతుబంధు, రైతుబీమా, కేసీఆర్ కిట్ తదితరాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. మ్యానిఫెస్టోలో ప్రకటించినట్లుగా ఆసరా పింఛన్లు, రైతుబంధు పెంచనుండున వృద్ధులు, రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. సన్నబియ్యం, ఆరోగ్యబీమా, అగ్రవర్ణ పేదలకు గురుకులాలు, సౌభాగ్య లక్ష్మి అమలు చేస్తామని చెబుతున్నామని, ఇందుకు ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తున్నదని తెలిపారు. వారు కూడా బీఆర్ఎస్ పార్టీ గెలిచి కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని అన్నారు. రెండు సార్లు తనకు అవకాశం కల్పిస్తే నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేశానో ప్రజలు గుర్తించాలని, మరోసారి అవకాశం కల్పిస్తే పనులను కొనసాగించడంతో పాటు మరిన్ని సంక్షేమ పథకాలు పేదలకు అందించేందుకు కృషి చేస్తానని కోరుతున్నట్లు చెప్పారు. కేవలం ఎన్నికల సమయంలో వచ్చి పోయే నాయకుల మాటలను ప్రజలు నమ్మొద్దన్నారు. పనిచేసే బీఆర్ఎస్ పార్టీని ప్రజలంతా మరోసారి ఆశీర్వదించాలని కోరారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, ఎంపీపీ అన్నమనేని అప్పారావు, రైతు సమితి జిల్లా కన్వీనర్ లలితాయాదవ్, జడ్పీటీసీ మార్గం భిక్షపతి, హనుమకొండ జడ్పీ వైస్‌చైర్మన్ శ్రీరాములు, కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్, చొప్పరి సోమయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆంగోత్ అరుణ ఉన్నారు.



భద్రకాళి అమ్మవారికి పూజలు, అన్నారం షరీఫ్ దర్గాలో చాదర్ సమర్పిస్తున్న ఎమ్మెల్యే అరూరి రమేశ్



ఐనవోలు: మల్లికార్జునస్వామికి ప్రత్యేక పూజలు, రెడ్డిపాలెం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న అరూరి

## సర్వమత ప్రార్థనలు

వరంగల్/పర్వతగిరి/ఐనవోలు: అరూరి రమేశ్ గురువారం నామినేషన్ పత్రాలతో ఆనవాయితీ ప్రకారం సర్వమత ప్రార్థనలు చేశారు. భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్నారు. నామినేషన్ పత్రాలను అమ్మవారి చెంత పెట్టి ప్రత్యేక పూజలు చేశారు. మహా మండపంలో పండితులు అమ్మవారి శేషవస్త్రాలను బహుకరించారు. పర్వతగిరి మండలం అన్నారం అన్నారం షరీఫ్ దర్గాలో నామినేషన్ పత్రాలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముజావర్లు ఆయన్ను ఆశీర్వదించారు. ఐనవోలు మల్లికార్జునస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. రెడ్డిపాలెంలో అమలోద్భవి మాతా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు, యేసుకీస్తు దీవెనలు తీసుకున్నారు. డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, అరూరి విశాల్, చిన్నపాక శ్రీనివాస్, మేడిశెట్టి రాములు, ఎస్‌కే షబ్బీర్, మనోజ్‌కుమార్‌గౌడ్, ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, చింతపట్ల సోమేశ్వర్‌రావు, సీఏ కొయ్యల రాజు, హసన్ ఉద్దీన్, జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల్లి శ్రీరాములు, జిల్లా రైతుబంధు సమితి కోఆర్డినేటర్ ఎల్లావుల లలితాయాదవ్, కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్‌రావు, జడ్పీ కోఆప్షన్ మెంబర్ ఉస్మాన్‌అలీ, సొసైటీ వైస్ చైర్మన్లు టీసీఆర్, బాబు, సర్పంచ్ కుమారస్వామి, ఎంపీటీసీ కల్పన, మండల కోఆప్షన్ మెంబర్ గుంషావళి పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు

బీఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట శాసనసభ అభ్యర్థి అరూరి రమేశ్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఉదయం వరంగల్ భద్రకాళి, ఐనవోలు మల్లికార్జున స్వామి ఆలయాల్లో పూజలు, ఐనవోలు మండలం రెడ్డిపాలెం చర్చిలో ప్రార్థనలు చేశారు. పార్టీ ముఖ్య నాయకులతో కలిసి నియోజకవర్గ కేంద్రంలోని రిటర్నింగ్ కార్యాలయానికి చేరుకున్నారు. డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్ రావు, రైతు సమితి జిల్లా కన్వీనర్ లలితాయాదవ్, హసన్‌పర్తి సొసైటీ చైర్మన్ వనంరెడ్డి వెంట రాగా ఆయన రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ అశ్వనీ తానాజీ వాకడేకు నామినేషన్ పత్రాలను అందించారు. అలాగే ఆయన తరపున మరో సెట్ నామినేషన్ పత్రాలను జడ్పీటీసీ మార్గం భిక్షపతి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆంగోత్ అరుణ, ఐనవోలు జడ్పీటీసీ గజ్జెలి శ్రీరాములు, చొప్పరి సోమయ్య రిటర్నింగ్ అధికారికి అందజేశారు. శుక్రవారం మరో నామినేషన్ వేసేందుకు ఎమ్మెల్యే రమేశ్ ఏర్పాట్లు చేసుకున్నారు. ముఖ్య నాయకులు చేరుకోగా నామినేషన్ వేసి బయటకు వచ్చిన రమేశ్‌ను ఎత్తుకొని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. జాతీయ రహదారిపై పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు.

## నామినేషన్ కోసం అరూరికి చిరు కానుక

### అందజేసిన కక్కిరాలపల్లి చిన్నారులు

వరంగల్, నవంబర్ 9: వర్ధన్నపేట బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్‌కు చిన్నా, పెద్దా తేడా లేకుండా నియోజకవర్గ ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. గురువారం నామినేషన్ వేసేందుకు సిద్ధమైన అరూరి రమేశ్‌కు ఐనవోలు మండలం కక్కిరాలపల్లికి చెందిన చిన్నారులు వేముల చాతుర్య, బ్రాహ్మిణి నామినేషన్ డిపాజిట్ డబ్బులను అందజేశారు. వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి మూడోసారి గెలిచి హ్యాట్రిక్ కొట్టాలని చిన్నారులు కాంక్షించారు.


అరూరి రమేశ్‌కు నామినేషన్ డిపాజిట్ డబ్బులు అందిస్తున్న చిన్నారులు


కాశీబుగ్గ: పైడిపల్లి మధ్యగూడెంలో ప్రచారం చేస్తున్న జన్ను రాజయ్య

## సంక్షేమ పథకాలను చూసి అరూరిని ఆదరించాలి

కాశీబుగ్గ, నవంబర్ 9: సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను చూసి కారు గుర్తుకు ఓటు వేసి వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేశ్‌ను గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ సుందరయ్యనగర్ అధ్యక్షుడు జంగం రాజు కోరారు. గురువారం 14వ డివిజన్‌లోని సుందరయ్యనగర్‌లో ఇంటింటికీ తిరిగి ఆరూరి రమేశ్‌ను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అరూరి రమేశ్ విలీన గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. ఎండీ సలీం, నర్సింగరావు, సుదర్శన్, సునిల్, కొత్తపెల్లి అనిల్, సంతోష్, జావీద్, అల్లం రాజ్‌కుమార్, దుంపెటి వినయ్, అంబి రాజేంద్ర, ప్రసాద్, ఎండీ ఆజాం, అఫ్జల్ పాల్గొన్నారు. కాగా, 3వ డివిజన్ పైడిపల్లిలోని మధ్యగూడెంలోని 124వ బూత్ పరిధిలో వరంగల్ పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ జన్ను రాజయ్య ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి కారుగుర్తుకే ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. జన్ను రాంబాబు, వీర యాకుబ్, వీర చక్రపాణి, జన్ను సారంగపాణి, అనిల్, సురేశ్ పాల్గొన్నారు.


కాశీబుగ్గ సుందరయ్యనగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న జంగం రాజు

### అరూరి రమేశ్ గెలుపు ఖాయం

హసన్‌పర్తి: గ్రేటర్ 65వ డివిజన్ పరిధిలోని చింతగట్టులో ఎమ్మెల్యే అరూరి గెలుపుకోసం కార్పొరేటర్ గుగులోత్ దివ్యారాణీ రాజునాయక్ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రతి ఓటరును కలుస్తూ కారు గుర్తుకు ఓటువేసి అరూరి రమేశ్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. సమన్వయ కమిటీ సభ్యులు నద్దునూరి నాగరాజు, బూత్ ఇన్‌చార్జిలు పోలపెల్లి మల్లేశం, మోదినింపు రాముచారి, దామెర సాగర్, ఐలయ్య, చందు నిరంజన్, డివిజన్ మహిళా ఉపాధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, గ్రామ మహిళా అధ్యక్షురాలు జనుగాని లక్ష్మి, రాజేశ్వరి, నిర్మల , కళా, రేణుక, శ్యామ్ సంపత్, ఉదయ్ పాల్గొన్నారు.


హసన్‌పర్తి: చింతగట్టులో ఇంటింటా ప్రచారం చేస్తున్న నాయకులు

# విభజన హామీలు నెరవేర్చని బీజేపీ

- దేవుడి భజనలు తప్ప నిధులు ఇవ్వడంలేదు
- ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేశ్
- బీఆర్ఎస్‌లో చేరిన 80 మంది కుటుంబాలు

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 9: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విభజన చట్టంలోని ఒక్క హామీని అమలు చేయలేదని, దేవుడి భజనలు చేస్తున్నారే కానీ నిధులు ఇవ్వడం లేదని నిరాశ చెంది బీఆర్ఎస్‌లో అనేక మంది చేరుతున్నారని వర్ధన్నపేట బీఆర్ఎస్ అభ్యర్థి ఆరూరి రమేశ్ అన్నారు. హనుమకొండలోని ప్రశాంత్‌నగర్ ఎమ్మెల్యే నివాసం వద్ద ఎమ్మెల్యే అరూరి ఆధ్వర్యంలో 80 మంది గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. 46వ డివిజన్ కార్పొరేటర్ మునిగాల సరోజన కరుణాకర్ పరిధిలోని మడికొండలో వివిధ పార్టీలకు చెందిన 80 మంది గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అంతకుముందు 46వ డివిజన్ మడికొండ నుంచి హనుమకొండ ప్రశాంత్‌నగర్‌లోని ఎమ్మెల్యే నివాసం వరకు భారీ ర్యాలీగా రాగా అరూరి, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, శ్రేణులు స్వాగతం పలికారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ నిరంకుశ పాలనకు చేరికలే నిదర్శనమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వారు బీజేపీ, కాంగ్రెస్ కి రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు. డివిజన్ అధ్యక్షుడు బొల్లికొండ వినోద్ కుమార్, 46 డివిజన్ నాయకులు వల్లెపు ఉపేందర్, కోలిపాక కుమార్ బాబా, సీనియర్ నాయకులు వస్కుల దేవేందర్, రాసమల్ల వెంకటస్వామి, గడ్డము అయిలయ్య, వస్కుల సుధాకర్,రాసమల్ల రాజు, అరూరి తిరుపతి, వస్కుల రమేశ్, వస్కుల నర్సయ్య, నమిండ్ల, ప్రభాకర్, అరూరి వెంకటేశ్వర్లు, ఆరూరి రవికుమార్, రాజేందర్, నమిండ్ల స్వామి, కనకం రాజ్‌కుమార్, అరూరి రవిచందర్, మునిగాల చంటి, రాసమల్ల జగదీశ్, గంగారపు రాజేందర్, అరవింద్, వస్కుల శంకర్, వస్కుల శివ, వస్కుల అనిల్, ప్రశాంత్ గడ్డం అరవింద్, గడ్డం అయిలయ్య, గడ్డం రాజు, వస్కుల శ్రీను, నమిండ్ల నాగరాజు, అరూరి హరి శంకర్, అరూరి శంకర్, వస్కుల వంశీ, వస్కుల పవన్ కల్యాణ్, కలకొట్ల సుమంత్, అరూరి శ్రీనివాస్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు.


గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న అరూరి రమేశ్